నమస్తే తెలంగాణ
తెలంగాణ జైత్రయాత్ర 2023
హైదరాబాద్ | ఆదివారం 29 అక్టోబర్ 2023 www.ntnews.com

కాలం చేసిన రైతన్న కుటుంబానికి ధీమా
మన కేసీఆర్ ఇస్తున్న రైతుబీమా

మిషన్ కాకతీయతో కుంటల్లో జలకళ
కాళేశ్వరంతో ఎవుసం కళకళ

సంక్షేమ పథకాలు భళా
ప్రతిపక్షాలు డీలా

బీఆర్ఎస్ జెండా పట్టు
కేసీఆర్‌కు జై కొట్టు

-మాలోతు సురేశ్

**91827 77222**

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు, ఫొటో పంపడం మర్చిపోకండి.

నాడు - నేడు

## • నాటి పాలనకు ప్రతీక!




ఊరి సంగతి గోడలు చెబుతాయన్న పెద్దల సామెతకు నిలువెత్తు సాక్ష్యంలా కనిపించేవి నాటి ప్రభుత్వ భవనాలు. రాష్ట్ర విభజనకు ముందు జనం బారులు తీరే అవసరం ఉన్న ప్రతి పాలనా విభాగమూ అరకొర వసతులు, అధ్వానపు పరిస్థితుల మధ్యే నడిచేవి. అలాంటి భవంతుల్లో ఒకటే ఈ చిత్రంలో కనిపిస్తున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఒకప్పటి కలెక్టరేట్. ఆంధ్రాపాలకుల ఉదాసీనతకు ప్రతీకలా కనిపిస్తున్నది ఇది.

## • నేటి ప్రగతికి పతాక!



కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలకు కష్టమన్నది రానివ్వకూడదనీ, పరిపాలనలో ప్రజల సౌకర్యాన్నీ పరిగణనలోకి తీసుకోవాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ తలంపు. అందుకే కలెక్టర్ కార్యాలయాలకు కొత్త రూపును తీసుకురావడమే కాదు, దానికి అనుబంధంగా ఉండే అన్ని విభాగాలూ ఒక్కచోట ఉండాలని ఆలోచన చేశారు. దాని ఫలితమే ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా వెలసిన సమీకృత కలెక్టరేట్లు. కొత్త భవంతులూ, పచ్చని పరిసరాలూ, సకల సౌకర్యాలతో విరాజిల్లుతున్న ఇప్పటి నిజామాబాద్ జిల్లా పరిపాలనా భవనం నేటి ప్రగతికి పతాకలా దర్శనమిస్తున్నది.

### ఫన్‌టాస్టిక్



# చేతకాక చేతి లేఖ..!

**'ప్రేమలేఖ రాశా ... అది అంది ఉంటది ... అంటూ ఖర్గే తనలో తానే హుషారుగా పాడుకుంటున్నారు.' 'ఏంటి సార్... ఒక పక్క దేశం మొత్తం మీదా పార్టీ మునిగిపోతుంటే మీరు ఉత్సాహంగా పాటలు పాడుతున్నారు...' అని తెలంగాణ హస్తం నేత పొట్టయ్య అడిగాడు.**

'రా పొట్టయ్యా... రా..! ఈ వయసులో ప్రేమ లేఖ అంటే రాజకీయాల్లో విజయమే కదా? రాజకీయాల్లో కలకలం సృష్టించే లేఖ రాశా... ఒక్క గుండెలో కదలిక తెస్తే అది ప్రేమ లేఖ ... కోట్లాది గుండెల్లో కలకలం సృష్టిస్తే ఆ సంతోషం ఎలా ఉంటుందో తెలుసా? అంటూ ఖర్గే ముసిముసిగా నవ్వాడు.'రాజకీయాల్లో గెలువాలంటే మనం బలంగా ఉండడమే కాదు, ఎదుటి వాళ్ల బలాలను గుర్తించి వాటిని బలహీనం చేయాలి.'

**'ఎదుటి వాళ్ల బలాలు ఏమిటి సార్?'**

'రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, పెన్షన్, 24 గంటల విద్యుత్... ఇవన్నీ ప్రత్యర్థి బలాలు. మనం గెలవాలి అంటే వీటిపైన యుద్ధం చేయాలి'

**'అర్థం కాలేదు సార్?'**

'తెలంగాణలో మన నేతలందరితో మాట్లాడాను. ఈ పథకాల వల్లే మనం ఓడిపోతున్నాం అని చెప్పారు. అది నిజమే కాబట్టి ఆ పథకాలకే ఎసరు పెడితే మనకు ఎదురు ఉండదు'

'అవును సార్, ఈ పథకాల లబ్ధిదారులే మన కొంప ముంచేటట్టుగా ఉన్నారు' 'రైతుబంధు నిలిపి వేయాలని ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాశాను. ఇప్పుడు రైతుబంధు రాదు. తరువాత పెన్షన్‌లపై లేఖ రాస్తాను'

'సార్ ఇంకో విషయం, 24 గంటల విద్యుత్ అని గొప్పగా చెప్పుకుంటున్నారు. అప్పట్లో కరెంటు కోతలు ఎలా ఉండేవి... ఇప్పుడు ఎలా ఉంది అంటూ దెప్పిపొడుస్తున్నారు. రోజుకు 3 గంటలే విద్యుత్ ఇవ్వాలని ఈసీకి లేఖ రాయండి.. అప్పుడు కానీ ప్రజలు దారికి రారు..' అని కోపంగా చెప్పాడు.

వీళ్ల మాటలు వింటున్న నాయకుడు నవ్వుకున్నాడు. 1999లో ఉమ్మడి రాష్ట్రంలో దీపం (గ్యాస్ కనెక్షన్) ఆపేయమని ఎన్నికల కమిషన్‌కు తాను లేఖ రాస్తే ఆ పథకమే తమ పార్టీ దీపాన్ని ఆర్పేసింది గుర్తుకు వచ్చింది అతనికి.

వీళ్లు ఇలా మాట్లాడుకుంటుండగానే హస్తం కార్యకర్తలు పరుగెత్తుకొచ్చారు... 'సార్ మనం రాసిన లేఖలు లీక్ అయ్యాయ'ని చెప్పారు.

**'లేఖలు సంచలనం సృష్టించాయా?'**

'అవును సార్...గ్రామాల్లోకి వెళితే రైతులు కర్రలు పట్టుకొని మనల్ని ఊరి పొలిమేరకు తరిమి కొడుతున్నారు.'

▪ మురళి

# ఉట్టికి ఎగరని భట్టి

## విపక్ష ఎమ్మెల్యే అయినా వివక్ష చూపని సర్కార్

- మూడుసార్లు గెలిచినా చేసింది సున్నా
- సొంత నియోజకవర్గ అభివృద్ధిపై అశ్రద్ధ
- కేసీఆర్ ప్రభుత్వం వచ్చాకే మధిర అభివృద్ధి
- మాడల్ నియోజకవర్గంగా మధిర

**మల్లు భట్టి విక్రమార్కను మధిర ప్రజలు వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. ఆయన పెద్ద పదవులు చేపడితే వాళ్లు పొంగిపోయారు. ఆయన రాష్ట్రస్థాయి నేతగా ఎదిగితే వాళ్లు సంబురపడ్డారు. సీఎంలకు మా ఎమ్మెల్యే సన్నిహితుడని, ఇక తమ సమస్యలు తీరినట్టేనని ఆశపడ్డారు. కానీ, వాళ్ల ఆశలు అడియాసలే అయ్యాయి. మధిర ప్రజల ఓట్లతో భట్టి స్థాయి పెరిగింది కానీ మధిర నియోజకవర్గానికి ఆయన వల్ల ఒరిగింది ఏమీ లేదు. కేసీఆర్ సర్కార్ వచ్చాకనే మధిరకు మంచిరోజులొచ్చాయి. ఈ పదేండ్లు నిధుల వరద పారింది. విపక్ష నేత అనే వివక్ష చూపకుండా మాడల్ నియోజకవర్గంగా మధిరను అభివృద్ధి చేసింది కేసీఆర్ ప్రభుత్వం.**

మధిర మనదే




మధిర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నేత మల్లు భట్టి విక్రమార్క 2009, 2014, 2018 ఎన్నికల్లో విజయం సాధించారు. అప్పటి ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డికి సన్నిహితుడిగా భట్టికి పేరుండేది. ఈ సాన్నిహిత్యం వల్లనే ఆయన కాంగ్రెస్ హయాంలో చీఫ్ విప్, డిప్యూటీ స్పీకర్ వంటి కీలక పదవులను చేపట్టారు. ఆ సమయంలో నిధులు తెచ్చి తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఆయనకు మంచి అవకాశాలు ఉండేవి. కానీ, ఆయన ఆ పని చేయలేదు. ఫలితంగా కాంగ్రెస్ హయాంలో మధిర నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు. తనను గెలిపిస్తే మధిరను మాడల్ నియోజకవర్గంగా చేస్తానని హామీ ఇవ్వడం భట్టికి అలవాటు. కానీ, కాంగ్రెస్ పాలనలో మధిర పట్టణాన్ని మున్సిపాలిటీ కూడా చేయలేకపోయారాయన. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే మధిరకు మంచి రోజులొచ్చాయి. పెద్ద ఎత్తున నిధులొచ్చాయి. అభివృద్ధి పనులతో మధిర రూపురేఖలే మారిపోయాయి.

### అప్పుడు నెరవేరని హామీలు

హామీలు ఇచ్చి మర్చిపోవడం, శంకుస్థాపనలు చేసి వదిలేయడం భట్టి విక్రమార్క స్టైల్. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మధిర మండలంలో మడుపల్లి వద్ద లెదర్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం స్థలాన్ని సేకరించి వదిలేశారు. ఎర్రుపాలెం మండలంలోని రేమిడిచర్ల వద్ద లెదర్ పార్క్ నిర్మిస్తానని భట్టి విక్రమార్క హామీ ఇచ్చి మరిచిపోయారు. మధిర నుంచి వంగవీడు, బోనకల్లు మీదుగా ముదిగొండ, కోదాడ వరకు 4 లైన్ల రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చి సర్వే చేయించి వదిలేశారు. బోనకల్లు మండల కేంద్రాన్ని వ్యాపార హబ్‌గా మారుస్తానన్న భట్టి హామీ ప్రకటనకే పరిమితమైంది. ఎర్రుపాలెంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తానని మరిచిపోయారు. బోనకల్లులో ఎస్సీ, ఎస్టీ భూములను స్వాధీనం చేసుకొని ఇందిరా క్రాంతి పథకం ద్వారా పాల ఫ్యాక్టరీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి నిర్మాణాలు చేపట్టకుండానే వదిలేశారు. మధిరలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు హామీ ఇచ్చి మరిచారు.



మధిరలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రి



మధిరలో ఏర్పాటు చేసిన మినీ ట్యాంక్‌బండ్

### ఇప్పుడు శరవేగంగా పనులు

2014లో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మధిర నియోజకవర్గ అభివృద్ధికి కోట్ల రూపాయలను మంజూరు చేసింది. మధిర పట్టణాన్ని మున్సిపాలిటీగా మార్చి, పట్టణ అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు వెచ్చించింది. రూ.5 కోట్లతో మధిర - అంబారుపేట చెరువు కట్ట అభివృద్ధి పనులు చేపట్టింది. రూ.5 కోట్లతో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటు చేసింది. రూ.34 కోట్లతో 100 పడకల దవాఖానను, ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడులో కొత్త దవాఖానను నిర్మించింది. రూ.2.50 కోట్లతో ఇండోర్ స్టేడియం, మధిర, బోనకల్లు, ఎర్రుపాలెం మండలాల్లో మున్నేరుపై రూ.30 కోట్లతో చెక్‌డ్యాంలను నిర్మించింది. రూ.18 కోట్లతో 122 చెరువులను అభివృద్ధి చేసింది. రూ.23 కోట్లతో 90 పాఠశాలలను అభివృద్ధి చేసింది. మిషన్ భగీరథ కింద 76,400 ఇండ్లకు తాగునీరు అందిస్తున్నది. ఇటీవల సీఎం కేసీఆర్ మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.30 కోట్లను ప్రత్యేకంగా కేటాయించారు. దళితబంధు పథకాన్ని ప్రభుత్వం ఇక్కడ పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి 3,642 మందికి అందించింది.

### భట్టికి ఎదురుగాలి

కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిపై మధిర నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా మధిర నియోజకవర్గం ఈ పదేండ్లలో అభివృద్ధి చెందిందనే భావన నియోజకవర్గ ప్రజల్లో ఉన్నది. మరోవైపు ఎమ్మెల్యే భట్టి విక్రమార్క నియోజకవర్గంలో అందుబాటులో ఉండకుండా హైదరాబాద్‌కే పరిమితం అవడం పట్ల ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి చెక్కులు ఇచ్చేందుకు కూడా ఆయన సమయం ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. దీంతో క్రమంగా ఆయన పట్ల నియోజకవర్గంలో వ్యతిరేకత పెరిగింది. దీని ఫలితంగానే గత ఎన్నికల్లో ఆయన కేవలం 3,567 ఓట్ల స్వల్ప మెజారిటీతో గట్టెక్కారు. ఈ ఎన్నికల్లో ఆయనకు నియోజకవర్గంలో ఎదురుగాలి వీస్తున్నది. అందుబాటులో ఉండే అభ్యర్థిని, అభివృద్ధి చేసి చూపిస్తున్న పార్టీని గెలిపించుకుంటామనే మాట మధిరలో వినిపిస్తున్నది.

### ద లీడర్..

# వనంలో వెలుగుల జ్యోతి

**'విప్లవాల యుగం మనది.. విప్లవిస్తే జయం మనది' అని నినదించిన ములుగు గడ్డ ఇప్పుడు బీఆర్ఎస్ రాగాన్ని ఆలపిస్తున్నది. సమ్మక్క-సారలమ్మల తావున పుట్టిన బడే నాగజ్యోతిని గులాబీ దళపతి కేసీఆర్ ములుగు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిపారు. సీఎం కల్యాణలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టిన తావు అంతా ప్రగతిశోభ సంతరించాలని తపించి.. మదించి ఆదివాసీ కోయ బిడ్డకు అపూర్వ అవకాశం కల్పించారు.**



- మావోయిస్టు ప్రభాకరన్న బిడ్డనే నాగజ్యోతి
- ఆదివాసీ బిడ్డకు అవకాశం
- వానల్లోనే వనమంతా పర్యటన
- గిరి ప్రజలకు భరోసా

బడే నాగజ్యోతి.. రాష్ట్రానికి ఆమె పేరు తెలియకపోవచ్చు. ములుగు నియోజకవర్గంలో ఇంటింటికీ తెలిసిన పేరు. మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అమరుడైన ప్రభాకరన్న, ఆయన సతీమణి రాజేశ్వరి కూతురు బడే నాగజ్యోతి. తల్లిదండ్రుల అటవీ జీవితంలో ఆమె పుట్టింది. ఆనాటి ఉద్యమం ఆమెను నాన్నమ్మ దగ్గరకు చేర్చింది. కాల్వపల్లి ఆశ్రమ పాఠశాలలో పాఠశాల విద్యను, ఏటూరునాగారంలోని గిరిజన రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదివారు. హనుమకొండలో డిగ్రీ, పీజీ పూర్తి చేశారు. టీచర్ కావాలన్నది ఆమె ఆశ. డీఎస్సీ కోసం ఎదురుచూసే తరుణంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చాయి. కాల్వపల్లి గ్రామస్తులు పట్టుబట్టడంతో నాగజ్యోతి ఎన్నికల బరిలో నిలిచారు. అప్పటి టీఆర్ఎస్ మద్దతుతో ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందారు. తర్వాత తాడ్వాయి జడ్పీటీసీగా విజయం సాధించారు. ములుగు జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ అయ్యారు. జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ గుండెపోటు వల్ల హఠాన్మరణం చెందడంతో బడే నాగజ్యోతి ఆ పదవికి ఎంపికయ్యారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ములుగు బరిలో నిలిచారు.

### ప్రజలతో మమేకమైన 'బడే'

సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచే జనం మధ్యలో ఉండే నాగజ్యోతి.. రాజకీయంగా ఎదిగేకొద్దీ ప్రజలకు మరింత చేరువయ్యారు. ఇటీవల ములుగు జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న కొండాయి, మేడారం, రెడ్డిగూడెం, కాల్వపల్లి, కొత్తూరు తదితర మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఆమె విస్తృతంగా పర్యటించి ప్రజలకు భరోసా ఇచ్చారు. మరోవైపు తండాలు, గూడేలు పంచాయతీలుగా చేయడంతో ఇంటింటికీ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న పోడు భూముల సమస్య తీరిపోవడంతో అడవి బిడ్డలు బీఆర్ఎస్‌కు జై కొట్టేందుకు సిద్ధమవుతున్నారు.



### మాట తప్పని ముఖ్యమంత్రి

2018 ఎన్నికల సందర్భంగా ములుగు బహిరంగ సభలో 'ములుగు జిల్లా కోసం మీరు ఉద్యమిస్తున్నారు. మీ కోరికను తీర్చే బాధ్యత నాది. చందూలాల్‌ను గెలిపించండి. ములుగు జిల్లా చేసే బాధ్యత నాది' అని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఎన్నికల్లో చందూలాల్ ఓడిపోయారు. అయినప్పటికీ ఆ హామీని నెరవేర్చాల్సిన అవసరం లేదని కేసీఆర్ అనుకోలేదు. హామీ ఇచ్చినట్టుగానే ములుగు జిల్లాను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ములుగు ప్రజల్లో అంతర్మథనం నెలకొన్నది. ఈసారి ఎలాగైనా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి సీఎంకు కానుకగా ఇవ్వాలనే పట్టుదలతో ములుగు ప్రజలు తీర్మానించుకున్నారనే వార్తలు వస్తున్నాయి.

### సెలబ్రిటీ స్పెషల్

# హైదరాబాద్ ఓ పుష్పక విమానం

**ఎనిమిదేండ్ల క్రితం హైదరాబాద్‌కు మొదటిసారి వచ్చానని, అప్పటికీ ఇప్పటికీ హైదరాబాద్ అద్భుతంగా అభివృద్ధి చెందిందని అంటున్నారు నటి అనుపమా పరమేశ్వరన్. తాజాగా ఆమె హైదరాబాద్ గురించి తన అనుభవాలను పంచుకున్నారు.**

**హైదరాబాద్‌తో మీ అనుబంధం ఎలా మొదలైంది?**

కేరళలోని ఇరింజల్‌కూడ మా ఊరు. అక్కడే చదువుకున్నాను. తెలుగు సినిమాల్లో అవకాశాలు రావడంతో 2015లో హైదరాబాద్ వచ్చాను. ఎనిమిదేళ్లుగా ఇక్కడే ఉంటున్నాను. హైదరాబాద్ నా సెకండ్ హోమ్ టౌన్ అయిపోయింది. హైదరాబాద్ చాలా స్పెషల్.

**హైదరాబాద్‌లో మీకు నచ్చిన అంశాలేంటి?**

చాలామంది హైదరాబాద్‌ను మినీ ఇండియా అంటుంటారు. నన్నడిగితే నేను పుష్పకవిమానం అంటాను. ఎందుకంటే పుష్పకవిమానంలో ఎంతమంది ఎక్కినా ఇంకొకరికి చోటుంటుంది. హైదరాబాద్ కూడా అంతే. ఎంతమందికైనా షెల్టర్ ఇస్తుంది. ఇక్కడి వాతావరణం సూపర్. ముఖ్యంగా మా సినిమావాళ్లకు. హాయిగా షూటింగులు చేసుకోవచ్చు. గతంలో ట్రాఫిక్ సమస్య ఉండేది. గవర్నమెంట్ చాలా ఫ్లైఓవర్లు కట్టేసింది. ఇప్పుడు ట్రాఫిక్ సమస్య తగ్గింది.



**ఈ ఎనిమిదేళ్లలో హైదరాబాద్‌లో మీరు చూసిన మార్పు?**

చాలా ఉంది. ఏడాదికేడాది మారుతూనే ఉంది. కొన్ని కొన్ని ప్రాంతాలు చూస్తుంటే హైదరాబాద్‌లో ఉన్నామా? అమెరికాలో ఉన్నామా అనిపిస్తున్నది. నగరం అద్భుతంగా అభివృద్ధి చెందింది. నిజంగా ఇంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సిటీ ఇదే.